జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

సోమవారం | 9 | మార్చి | 2026 ◆ పేజీలు : 11



## జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**వరంగల్ కలెక్టరేట్ మార్చి 08 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యా రాణి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మహిళల సాధికారత, సమాన హక్కులు, విద్యా అభివృద్ధి సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రపై అధికారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మహిళలు కుటుంబ నిర్మాణంలోనే

మిగతా 2 లో...



- దొంగ బంగారం వ్యవహారం పై
- ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు ఆరా!
- మామూలు ముట్టచెప్పి తప్పించుకునే ప్రయత్నాలు ?
- ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న పలు ఆసక్తికర విషయాలు.

## వరుస కథనాలతో బెంబేలెత్తుతున్న దొంగ బంగారం కొనుగోలు దారులు

**ఏటూర్ నాగారం మార్చి 08 ప్రజాజ్యోతి :** ప్రాంతంలో దొంగ బంగారం కొనుగోలు వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవల వెలువడుతున్న వరుస కథనాలతో కొంతమంది దొంగ బంగారం తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న, పలువురు బంగారం వ్యాపారులు బెంబేలెత్తిపోతునారు. ఈ వ్యవహారంపై ఇంటెలిజెన్స్ అధికారులు నిఘా మరింత కఠినతరం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం!. దొంగతనాలకు గురైన బంగారం కొంతమంది మధ్య వర్తుల ద్వారా స్థానికంగా ఉన్నకొన్ని బంగారం వ్యాపారుల వద్దకు చేరుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో దొంగ బంగారం కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై, అలాగే ఆ బంగారాన్ని మార్కెట్ లోకి తెచ్చే నెట్ వర్క్ పై ఇంటెలిజెన్స్ అధికారులు లోతుగా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది! అదే సమయంలో దొంగ బంగారం కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంతమంది వ్యాపారులు తమపై చర్యలు లేకుండా ఉండేందుకు పావులు కదుపుతున్నారనే

మిగతా 2 లో...

## నర్సంపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో హెచ్ పి వి వాక్సినేషన్ ప్రారంభం



- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు
- మహిళా దినోత్సవం సందర్భంగా హాస్పిటల్స్ సిబ్బందికి సన్మానం

**నర్సంపేట మార్చి 8 (ప్రజాజ్యోతి )** నర్సంపేట 2026తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన తేదీకి అనుగుణంగా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ హెచ్పివి వ్యాక్సినేషన్ ని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేటలో ప్రారంభించారు. ప్రారంభానికి విచ్చేసిన ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ హెచ్ పి వి వాక్సిన్ 14 సంవత్సరాల పైబడిన వారు 15 సంవత్సరాల లోబడిన వారికి ఇస్తామని దీని వలన గర్భస్థ ముఖ ద్వార క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ పని చేస్తుందని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన కౌమార దశలో

మిగతా 2 లో...

## మోడల్ సిటీగా అభివృద్ధి చేస్తాం...

### కలెక్టర్ విస్తృత పర్యటన



2 లో...

## రోడ్డు నరకం.. ఎమ్మెల్యే సారూ మా గోడు వినరా!

- మా బాధను పట్టించుకునే నాధుడే లేడు.!
- రెండేళ్లుగా కంకర కుప్పల మధ్యే గొల్లపల్లి వాసుల ప్రయాణం.
- ప్రతీరోజు 2.5 కిలో మీటర్లు ప్రయాణం నరకపయం.
- బైక్ స్కిడ్ అయి గాయపడుతున్న ప్రయాణికులు.. పట్టించుకోని అధికారులు.

**చెన్నారావుపేట, మార్చి 8 (ప్రజాజ్యోతి ):** మండలంలోని ఖాదర్ పేట నుంచి గొల్లపల్లికి వెళ్లే 2.5 కిలో మీటర్ల రహదారి ప్రయాణికులకు చుక్కలు చూపుతోంది. 2023లో అట్టహాసంగా ప్రారంభమైన ఈ రోడ్డు పనులు.. కేవలం కంకర పోయడంతోనే ఆగిపోయాయి. రెండేళ్లు గడుస్తున్నా రోడ్డు పూర్తి చేయకపోవడంతో గొల్లపల్లి గ్రామస్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.రోడ్డు నిర్మాణం కోసం పోసిన కంకరను చదును చేయకపోవడంతో, ఆ మార్గంలో వెళ్లే ద్విచక్ర వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంకరపై టైర్లు స్కిడ్ అయి అనేకమంది

మిగతా 2 లో...



## రోడ్డు నరకం.. ఎమ్మెల్యే సారూ మా గోడు వినరా!



(మొదటి పేజీ తరువాయి... )

కిందపడి గాయాలపాలవుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ దారిలో ప్రయాణించడం ప్రాణసంకటంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ జీవనోపాధి కోసం, నిత్యావసర సరుకుల కోసం నిత్యం నర్సంపేటకు రాకపోకలు సాగించే గొల్లపల్లి గ్రామస్తులకు ఈ రోడ్డు శాపంగా మారింది.ఖాదర్ పేట వరకు బాగానే ఉన్నా, అక్కడి నుంచి మా గ్రామానికి వెళ్లాలంటే నరకం కనిపిస్తోంది అని గ్రామస్తులు వాపోతున్నారు.స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, నిలిచిపోయిన రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ రోడ్డు కష్టాల నుంచి తమకు విముక్తి కల్పించాలని వారు కోరుతున్నారు.

## నర్సంపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో హెచ్ పి వి వాక్సినేషన్ ప్రారంభం





(మొదటి పేజీ తరువాయి... )

ఉన్న ఆడపిల్లలు తప్పనిసరిగా ఈ వ్యాక్సినేషన్ తీసుకోవడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని అన్నారు. వరంగల్ జిల్లాలో 9824 మంది ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాలనుసార ప్రకారము ప్రభుత్వా జనరల్ హాస్పిటల్ నర్సంపేట, సీకేఎం, ఎంజీఎం వరంగల్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దశలవారీగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో ఈ వ్యాక్సినేషన్ సేవలు అందిస్తూ రొటీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్యశాఖ వారి ద్వారా అవగాహన చేసుకొని వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలని సూచించినారు. తర్వాత అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేటలో దాదాపు 33 మంది సిబ్బందిని ఘనంగా శాలువాలతో సన్మానిస్తూ ప్రశంస పత్రాలను అందించడం జరిగినది. స్త్రీలు మానవ జాతి మనుగడ అభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని వారిని గౌరవించడం సమాజాన్ని గౌరవించినట్లేనని కొనియాడినారు. జిల్లా డిప్యూటీ ఇమినైజేషన్ , హెచ్పివి వ్యాక్సిన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్ 20 మంది పిల్లలు వ్యాక్సినేషన్ తీసుకోవడం జరిగినదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కిషన్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ వైద్యాధికారులు డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# వరుస కథనాలతో బెంబేలెత్తుతున్న దొంగ బంగారం కొనుగోలు దారులు

(మొదటి పేజీ తరువాయి... )

ప్రచారం సాగుతోంది. కొందరు ప్రభావశీల వ్యక్తులు, ప్రముఖులకు మామూలు ముట్టచెప్పి తమను కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత శాఖలు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపడితే దొంగ బంగారం వ్యాపారానికి సంబంధించిన అసలు ముళ్లు బయటపడే అవకాశముందని స్థానికులు భావిస్తున్నారు. అధికారుల దర్యాప్తు వేగవంతమైతే ఈ వ్యవహారంలో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని తెలుస్తోంది. ప్రజలు మాత్రం దొంగ బంగారం కొనుగోలు వంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని. ఏటూర్ నాగారం మండల కేంద్రంలో దొంగతనాలు జరిగి ఇంట్లో నగదు.



బంగారం చోరీ జరిగిన పిర్యాదు చేసిన దొంగలను పట్టుకునీ సొమ్ము రికవరి చేసి బాధితులకు అందించిన సందర్భాలు లేకుండా పోవడం జరిగింది అంటూ పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని దొంగలను పట్టుకుని. దొంగ బంగారం వ్యవహారం లో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరి చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

దీనికి తోడూ గుప్త నిధులు తవ్వకాల ముఠా సభ్యులు బంగారం షాపుల యాజమాన్యంతో సంబంధాలు కొనసాగిస్తూ బంగారం కరిగించి. కొత్త నగలు తయారు చేస్తూ జీరో దందా చేస్తూ ప్రభుత్వానికి ఎలాంటి ట్యాక్స్ గాని జిఎస్టి గాని. చెల్లించకుండా కస్టమర్లకు ఎలాంటి బిల్లులు ఇవ్వకుండా బోగస్ బిల్లులు చెల్లిస్తున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి.! వ్యాపారల వద్ద జిఎస్టి ఐటి రికార్డులు. లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

బంగారం ఆభరణాలకు హాల్ మార్క్ లేకుండా అమ్మకాలు జరుపుతున్నట్లు. బంగారం కొనుగోలు చేసిన పలువురు కస్టమర్లు. వారి అవసరాల నిమిత్తం బ్యాంకులో రుణం పొందుటకు తనకపెట్టిన సమయంలో ఆల్ మార్క్ లేదనే విషయం వెలుగు చూసినట్లు తెలుస్తుంది! అమ్మకాలు తక్కువ చూపించి. జీఎస్టీ రిటర్న్ ఫైల్ చేయకుండా మోసాలకు పాల్పడుతున్నట్లు పలువురు వాపోతున్నారు.

పూర్తి మరిన్ని వివరాలతో త్వరలో మీ ప్రజా జ్యోతి దిన పత్రికలో

## జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి... )

కాకుండా దేశ అభివృద్ధిలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. విద్య, ఉపాధి, పరిపాలన, వ్యాపారం, విజ్ఞానం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల గౌరవం, భద్రత, సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ క్యాంటిన్ నిర్వాహకురాలు శ్రీదేవిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సన్మానించారు. ముద్ర రుణం పొందుతూ స్వయం ఉపాధి ద్వారా కుటుంబ పోషణలో విజయ వంతమైన వ్యాపారవేత్తగా ఎదిగిన ఆమె ఇటీవల ప్రధానమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వ కారణమని అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ విశ్వ ప్రసాద్ తో పాటు జిల్లా కలెక్టరేట్ కు చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ సిటీగా అభివృద్ధి చేస్తాం...

- కలెక్టర్ విస్తృత పర్యటన



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 08, (ప్రజాజ్యోతి ):** హనుమకొండ జిల్లాను మోడల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ మరియు కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి ఆదివారం దేవన్నపేట, గోపాలపూర్, ఉనికిచెర్ల, ధర్మసాగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా “మా సిటీ” వెంచర్ మరియు దాని పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలతో కూడిన సిటీ హౌసింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించారు. యువతకు ప్రోత్సాహం కలిగించే విధంగా అత్యాధునిక స్పోర్ట్స్ హబ్‌తో పాటు పర్యావరణ హితమైన ఈకో పార్క్ నిర్మాణానికి అనువైన ప్రదేశాలను పరిశీలించారు.ధర్మసాగర్ పరిసరాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ క్షేత్రస్థాయిలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో కుడా పీవో అజిత్ రెడ్డి, రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా కీసరగుట్టలో రామలింగేశ్వర స్వామి దర్శనం

- అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మకు సత్కారం



**హనుమకొండ మార్చి 08 (ప్రజా జ్యోతి )** మేడ్చల్ జిల్లా కీసరగుట్ట గ్రామంలో ఉన్న కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ను తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఆయనకు ఆలయ ప్రాంగణంలో ఘన స్వాగతంపలికారు.దేవస్థానంలో గంగు ఉపేందర్ శర్మసమక్షంలో రామలింగేశ్వర స్వామికి ప్రత్యేకంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు శాలువాతో ఆయనను సత్కరించి వేద ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ ఏర్పాటుతో రాష్ట్రవ్యాప్తంగా అర్చకులు మరియు దేవాలయ ఉద్యోగులు తమ న్యాయ సమ్మతమైన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందగలిగారని తెలిపారు. అర్చకుల హక్కుల కోసం జేఏసీ చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ లో కలెక్టర్ విస్తృత పర్యటన



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08 (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం స్టేషన్ ఘనపూర్ లో విస్తృతంగా పర్యటించి పలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని సందర్శించి, ఆసుపత్రి పరిసరాలు, మందులను, టాయిలెట్స్, వార్డ్ నిర్వహణ, ఇలా ప్రతీ అంశాలని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతీ వార్డ్ పరిశుభ్రంగా ఉండాలని, సరిపడా మందులను అందుబాటులో ఉంచుకోవాలని శానిటేషన్, తదితర అంశాల మీద వైద్య అధికారులకు కలెక్టర్ పలు సూచనలను తెలిపారు. అనంతరం వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ వైద్యం తీసుకుంటున్న రోగుల దగ్గరికి కలెక్టర్ వెళ్లి వారి అనారోగ్య సమస్యలను తెలుసుకొని, అందుకు తగ్గ వైద్యం అందుతుంద లేదా, సమయానికి డాక్టర్లు అందుబాటులో ఉంటున్నా రా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులతో మాట్లాడు తూ ఎక్స్ రే సేవలను వెంటనే, డయాలసిస్ సేవలను కూడా వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకరావాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి ని పరిశీలించి ఇప్పటి వరకు ఎంత మేరకు నిర్మాణ పనులు అయ్యాయి ఇంకా ఏమిమి పనులు పెండింగ్ లో ఉన్నాయన్న వివరాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించి ప్రతీ గది నిర్వహణని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి కార్యాలయ నిర్వహణ మీద, పరిసరాల పరిశుభ్రత మీద మున్సిపల్ కమిషనర్ కి కలెక్టర్ పలు విషయాలను తెలియజేశారు. అలాగే కొత్తగా ఎన్నికయిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, వార్డు సభ్యులు కలెక్టర్ ని కలవగా వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**ఏటూర్ నాగారం మార్చి 08 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండలం, ఆకుల వారిఘనపురంలో కరెంటు ఆఫీస్ ముందు సి ఆర్ ఆర్ నిధులు 10 లక్షల రూపాయలతో మంజూరైన నూతన సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ పనులను ఆదివారం ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ప్రారంభించారు.ఏటూరునాగారం మండల కేంద్రానికి సీసీ రోడ్లు . సైడ్ డ్రైనేజీ పనుల అభివృద్ధి అభ్యున్నతకై అధిక నిధులు మంజూరు చేస్తున్న మంత్రి సీతక్క కృషి పట్ల గ్రామ ప్రజలు , కృతజ్ఞతలు.తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు,ఆత్మ చైర్మన్ కర్ల అరుణ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, వార్డ్ మెంబెర్ ముమ్మానేని రమేష్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, గోపాల్, ముజామిల్,తదితరులు పాల్గొన్నారు

## సన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- సర్పంచ్ చిన్నపాక రజిత



**రాయపర్తి మార్చి 8 ప్రజా జ్యోతి** రాయపర్తి మండలం సన్నూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది .అందుకు ఊరులో ఉన్న గ్రామ సర్పంచి మరియు వార్డ్ మెంబర్స్ వివో అధ్యక్షరాలు ఉపాధ్యక్షురాలు గ్రామంలో మహిళ లు సన్నూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. స్థానిక ఉపసర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి మరియు ఊరిలోని పెద్దలు గ్రామ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08 ( ప్రజాజ్యోతి) :** విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు. జిల్లాలోని రఘునాథపల్లి మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. వంటశాలను సందర్శించి, భోజనం తయారీ విధానం, నాణ్యత, పరిశుభ్రత వంటి అంశాలను పర్యవేక్షించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని తనిఖీ చేసి మెనూ ప్రకారం అందిస్తున్నారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి ఒక్కరి హాజరు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పది విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు ఎలా సన్నద్ధం అవుతున్నారు అని ఆరా తీశారు. విద్యార్థులు సమయానికి తిని, సరిగా నిద్ర పోవాలని, క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ పర్యవేక్షణలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీలత, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త ,పొడి చెత్త నిర్వహణపై మహిళా సభ్యుల ఆధ్వర్యంలో అవగాహన

- గ్రామ సర్పంచ్ చెవ్వు హేమలత

**రాయపర్తి మార్చి 8 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం, గట్టికల్ గ్రామ పంచాయతీ: సర్పంచ్ చెవ్వు హేమలత మరియు మహిళా సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం తడి చెత్త ,పొడి చెత్త నిర్వహణ పై అవగాహన మరియు ప్లాస్టిక్ వాడకం నిషేధం గురించి ప్రతిజ్ఞ చేయడమైనది.



## హెచ్ పి వి టీకా మహిళల్లో గర్భాశయ గ్రీవా క్యాన్సర్ ను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కె. మల్లిఖార్జున రావు



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08 (ప్రజాజ్యోతి) :** హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) టీకా మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ గ్రీవా క్యాన్సర్‌ను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కె. మల్లిఖార్జున రావు అన్నారు. ఆదివారం డిఎంహెచ్ఓ డా. కె. మల్లిఖార్జున రావు పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. మల్లిఖార్జున రావు మాట్లాడుతూ ఈ టీకా కార్యక్రమం ద్వారా యువతులకు చిన్న వయస్సులోనే రక్షణ కల్పించి, నిరోధక ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో మాట్లాడి, టీకా కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించారు. అలాగే అర్హులైన లబ్ధిదారులను సమీకరించడం, సురక్షితంగా టీకాలు ఇవ్వడం మరియు యువిన్ పోర్టల్‌లో ఖచ్చితమైన నమోదు చేయడం పై వైద్య అధికారులు మరియు ఫీల్డ్ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డా.నరేందర్ డి.సి.హెచ్.ఎస్, డా పరమేశ్వరి మెడికల్ సుపరింటెండెంట్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్యాంకుమార్, మెడికల్ ఆఫీసర్లు డా. ఉష, డా. గాయత్రి, ఎంపీడీఓ రవీందర్ సూరి, ఎంపీఓ త్రినాథ్ రెడ్డి, ఎంఈఓ నర్సయ్య, సర్పంచ్ విజయ, ఉప సర్పంచ్ కిరణ్, వార్డు సభ్యులు దస్తగిరి, శ్రీకాంత్, మమత, సునీల్, అనుష, సుధాకర్, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి
- చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దిష్ట ప్రదేశాల్లో వేయాలి
- పసర ఎస్ హెచ్ ఓ. తాజుద్దీన్



**గోవిందరావుపేట /ములుగు స్టాఫ్ రిపోర్టర్ ప్రజా జ్యోతి మార్చి 08** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పసర పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ తాజుద్దీన్ ఆధ్వర్యంలో "ఆదివారం క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌హెచ్‌ఓ తాజుద్దీన్ పోలీసు అధికారులు స్టేషన్ సిబ్బంది పోలీసులు స్టేషన్ పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్దిష్ట ప్రదేశాల్లో వేయాలని ప్రజలకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచడం, గ్రామాలను స్వచ్ఛంగా ఉంచడం కోసం ప్రజలు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా రోడ్లు, పోలీస్ స్టేషన్ పరిసరాలు . ప్రజా ప్రదేశాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ తాజుద్దీన్. పిఎస్ఐ ఆంజనేయులు, ఎస్ఐ నాగరాజు, ఎస్ఐ వీరయ్య, ఏఎస్ఐ నరోత్తంరెడ్డి, టీజీఎస్పీ ఆర్ ఎస్ఐ లాల్ మహ్మద్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నారిమణులు అన్ని రంగాలలో రాణించాలి

- గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- రొయ్యూరు గ్రామ సర్పంచ్ కావిరీ అర్జున్





**ఏటూర్ నాగారం మార్చి 08 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏటూర్ నాగారం మండలంలోని రోహిరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ ఆధ్వర్యంలోమహిళలకు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు అనంతరం 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలోగ్రామంలో కాలువల పూడికతీత పనులు చేపట్టారు. గ్రామంలో సేవలందిస్తున్న మహిళా సిబ్బంది పారిశుద్ధ కార్మికురాలు వరలక్ష్మి .గ్రామ ఏఎన్ఎం రమ్య.వారి సేవలను గ్రామ సర్పంచ్ కావిరీ అర్జున్ కొనియాడారు.ఈ సందర్భంగా సర్పంచ్ కావిరి అర్జున్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ కార్మికురాలు వరలక్ష్మి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో కృషి చేస్తున్నారని, అలాగే గ్రామ ఏఎన్ఎం రమ్య ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.అదేవిధంగా రోహిర్ గ్రామంలో అమలవుతున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామంలోని మూడో వార్డులో పరిశుద్ధ పనులు. రెండో వార్డ్ లో చెత్త పిచ్చి మొక్కలు తొలగింపు. 8వ వార్డులో సైడ్ కాలువలో ఉన్నటువంటి మట్టి చెత్త తొలగింపు.సైడ్ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి శుభ్రం చేయించడం జరిగిందన్నారు. ఈ పనుల వల్ల గ్రామంలో పరిశుభ్రత పెరగడంతో పాటు దోమలు వ్యాధులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని సర్పంచ్ కావిరి అర్జున్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుదారి మహేష్. వార్డు సభ్యులు కొండ గొర్ల తిరుపతి. దొంగిరి రఘు. ఆకుదారి వెంకట మహాలక్ష్మి. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దోంగ్రి మధుబాబు. సోదారి కుమార్.గ్రామ పెద్దలు, కొండ గొర్ల పోశయ్య. సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

- సాయిబాబా దేవాలయ కమిటీ, శంకర ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ
- 16 నెలలుగా నిరంతరాయంగా ఉచిత సేవలు
- చైర్మన్ పెండ్యాల ప్రభాకర్
- 600 మందికి పైగా ఉచితంగా కంటి ఆపరేషన్లు



**ఏటూరునాగారం, ప్రజా జ్యోతి మార్చి 8**ఏటూరునాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్‌లో నేడు సోమవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కంటి వైద్యశాల 'శంకర ఐ హాస్పిటల్' సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.రూపాయి ఖర్చు లేకుండా ఆపరేషన్లుఈ సందర్భంగా పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ.. గత 16 మాసాలుగా ప్రతి నెల ఒక రోజు ఈ ఉచిత శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 600 మందికి పైగా నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయించినట్లు వెల్లడించారు. శిబిరానికి వచ్చే వారికి ఉచితంగా కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు కూడా నిర్వహిస్తామన్నారు.ఉచిత రవాణా . భోజన వసతిపరీక్షల అనంతరం శస్త్రచికిత్స అవసరమైన వారిని ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌లోని శంకర ఐ హాస్పిటల్‌కు తరలిస్తామని చైర్మన్ తెలిపారు. అక్కడ డాక్టర్ల పర్యవేక్షణలో ఉచితంగా భోజన వసతి కల్పించి, ఆపరేషన్ పూర్తయ్యాక తిరిగి సురక్షితంగా ఏటూరునాగారానికి తీసుకువస్తామని వివరించారు.ఆధార్ కార్డు తప్పనిసరి సోమవారం జరిగే ఉచిత కంటి పరీక్షలకు హాజరయ్యే ప్రజలు తమ వెంట ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలోని పేద ప్రజలు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యం



**ఏటూర్ నాగారం మార్చి 08 ప్రజా జ్యోతి** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యంనీ ఏటూరు నాగారం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అడప రాజేందర్, వాంకుడోత్ రాంబాబు అన్నారు.ఆదివారం ఉపాధ్య సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచ్, వార్డు మెంబర్లకు మహిళా దినోత్సవం పురస్కరించని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ములుగు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్‌కుమార్ మాట్లాడుతూ.సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు. కుటుంబం, విద్య, ఉద్యోగం, సామాజిక సేవ వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ దేశ ప్రగతికి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారుఅనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవీ వీరభద్రం మాట్లాడుతూమహిళల సాధికారతతోనే సమాజం ముందుకు సాగుతుందని, మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఏటూరు నాగారం గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత –లక్ష్మన్ బాబు హజరై మాట్లాడుతూ ఏటూరునాగారం ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు మండల శాఖను అభినందిస్తూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉట్నూరి రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు పోతు రాజశేఖర్ జిల్లా అదనపు జనరల్ సెక్రటరీ బంగారు నాయుడు, మహిళా సభ్యులు స్వప్న, సుజాత, సంధ్యారాణి,సౌజన్య, స్రవంతి, హేమలత పాల్గొన్నారు. గుమ్మల రవీందర్, కన్నాయి గూడెం మండల అధ్యక్షులు నరిగే రమేష్, వాజేడు బాధ్యులు దాసుల నాగార్జున, రామదాసు వెంకటేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,మార్చి 08 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఏనుగు కుమార్ కుమార్తె కిరణ్మయి – నాగరాజు వివాహం ఆదివారం వి ఆర్ గార్డెన్స్ లో జరుగగా ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో సారీ(చీర)ని బహుమతి గా అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, అనిరెడ్డి యకూబ్ రెడ్డి, చందు రామ్, చేగురి మల్లేష్, చిలువేరు సాయి గౌడ్, మేకల మహేష్, శివ కుమార్ స్థానిక పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గుడి నిర్మాణానికి శంకుస్థాపన

- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, మార్చి 08, ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలోకుర్మా కమ్యూనిటీ కమిటీ ఆహ్వానం మేరకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీరప్ప గుడి నిర్మాణానికి సంబందించి, ముగ్గు పోసిన కార్యక్రమంలో ఆదివారం ముఖ్య అతిధిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, చందు రామ్, మేకల మహేష్, శివ కుమార్ స్థానిక పార్టీ ముఖ్య నాయకులు, కుర్మా సంఘము నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సమిష్టి సంకల్పం

- క్షేత్రస్థాయిలో శ్రీలత లక్ష్మణ్ బాబు పర్యటన
- మార్నింగ్ వాక్' లో ప్రజా సమస్యల పరిశీలన
- డ్రైనేజీలు, నల్లాలు, ఇంకుడు గుంతలపై ప్రత్యేక దృష్టి

**ఏటూర్ నాగారం మార్చి 08 ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సర్పంచ్ కాకులమర్రి శ్రీలత నాయకులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో ఆదివారం పర్యటించారు. ఉదయం వారు తమ 'మార్నింగ్ వాక్' లో భాగంగా గ్రామ వీధుల్లో తిరుగుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు.ఈ పర్యటనలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు పంచాయతీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్డుల వారీగా ఉన్న పెండింగ్ పనులను వారి దృష్టికి తీసుకువచ్చారు.పర్యటనలోని ముఖ్య డ్రైనేజీల ఆధునీకరణ వర్షాకాలం దృష్ట్యా ప్రతి గల్లీలో ఉన్న డ్రైనేజీ కాలువలను శ్రీలత–లక్ష్మణ్ బాబు స్వయంగా తనిఖీ చేశారు. కాలువల్లో పూడికతీత పనులు వేగవంతం చేయాలని, ఎక్కడా మురికినీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.మిషన్ భగీరథ & చేతి పంపులు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే మిషన్ భగీరథ నల్లాల పనితీరును పరిశీలించారు. అలాగే గ్రామంలోని చేతి పంపులు మూలన పడకుండా, ఎక్కడైనా మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఇంకుడు గుంతలు పారిశుధ్య మెరుగుదలకు మరియు భూగర్భ జలాల పెంపునకు అత్యంత కీలకమైన ఇంకుడు గుంతలు శోక్ పిట్ల నిర్మాణ పనులను చేపట్టాలని పర్యవేక్షించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని వార్డు సభ్యులకు దిశానిర్దేశం చేశారు.గ్రామ పెద్దల సమన్వయం ఈ పర్యటనలో పాల్గొన్న గ్రామ పెద్దలు వార్డు సభ్యుల సలహాల మేరకు, అత్యవసరమైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని వారు హామీ ఇచ్చారు.సర్పంచ్ కాకులమర్రి శ్రీలత–లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ఏటూరు నాగరం ప్రజల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత. ఉదయాన్నే వార్డుల్లో పర్యటించడం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులు మాకు అర్థమవుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల భాగస్వామ్యంతో ఏటూర్ నాగారం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రమాదేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# కేంద్రం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలి

- సిపిఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్
- సిపిఎం నిరసన ర్యాలీ, రాస్తారోకో



**ఏటూరు నాగారం మార్చి 08 ప్రజా జ్యోతి** గ్యాస్ సిలిండర్ల ధరలను 60 రూపాయలు పెంచుతూ 60వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న యుద్ధం పేరుతో చమురు నిల్వల కొరత ఉండనున్నదనే సాకుతో గ్యాస్ ధరలు పెంచడం వల్ల ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగనున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెంచినగ్యాస్ సిలిండర్ల ధరలను తక్షణమేరద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం లో ర్యాలీ నిర్వహించి వై జంక్షన్ లో రాస్తా రోకో చేశారు. అనంతరం దీనికి రవి కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విశ్వ గురువును అని తనకు తాను చెప్పుకునే నరేంద్ర మోడీ యుద్ధాన్ని ఎందుకు ఆపలేకపోయారని దుయ్యబట్టారు. అమెరికా చెప్పు చేతల్లో మన దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. రానున్న రోజుల్లో ఇరాన్ పై యుద్ధం కొనసాగితే పెట్రోల్ డీజిల్ ధరలు కూడా పెంచనున్నారని చెప్పారు. బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. అమెరికా ఏది చెబితే అది వినే విధంగా మన బలహీన ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చమురు దిగుమతులు చేసుకోవద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంపు చెపుతుండగా ఆయనకు మోడీమోకరిళుతున్నారని అన్నారు. ఈ విషయాలను గ్రహిస్తూ ఉన్న దేశ ప్రజలు ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులను నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సుడి కృష్ణా రెడ్డి, జిల్లా కార్యదర్శి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్, తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, వాసు, చిట్టిబాబు, రఘుపతి, జిల్లా కమిటీ సభ్యులు మల్లారెడ్డి, ప్రవీణ్, తోకల రవి, రమేష్, దేవయ్య, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు




**ఏటూరునాగారం, ప్రజా జ్యోతి మార్చి 08** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏటూరునాగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత కాకులమర్రి లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక ఉపాధ్యాయ బృందం వారికి సాదర స్వాగతం పలికారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ సమాజ ప్రగతిలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళల రక్షణ సంక్షేమం కోసం పంచాయతీ తరపున ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని ఆమె పేర్కొన్నారు.అనంతరం కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ గృహిణిగా, ఉద్యోగిగా, నాయకురాలిగా మహిళలు బహుముఖ పాత్రలను పోషిస్తూ సమాజాన్ని ముందుండి నడిపిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా విద్యా రంగంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, మహిళా సాధికారత సాధించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ వేడుకల్లో మండల అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు స్థానిక మహిళా ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయండి



**ప్రజాజ్యోతి –మొగుళ్ళ పల్లి (మార్చి 08)** ఈ నెల 10న ఎస్పిడిసి ఎల్ మింట్ కాంపౌండ్ హైదరాబాద్ లో జరిగే విద్యుత్ కార్మికుల మహా ధర్నాను ఆన్ మ్యాండ్ కార్మికులు విజయవంతం చేయాలని తెలంగాణ విద్యుత్ ఆన్ మ్యాం డ్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎన్పిడిసిఎల్ పరిధిలో పనిచేస్తున్న సుమారు 1400మంది ఆన్ మ్యాండ్ కార్మికులు చాలి చాలని జీతాలతో పని చేస్తున్నారని వారిని సంస్థలో విలీనం చేయాలన్నారు.ఎన్పీడీసిఎల్ కంపెనీలో 1607మంది ఆన్ మ్యాండ్ కార్మికులు పనిచేసేవారని వారిలో విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కొందరు కార్మికులు చనిపోయారని మరి కొందరు అంగవైకల్యం చెందారని ఆన్ మ్యాండ్ కార్మికులను ఇప్పటికైనా సంస్థలో విలీనం చేసి పర్మినెంట్ చేయాలని ప్రభుత్వానికి ,యాజమాన్యానికి వినతి పత్రాలు ఇచ్చిన స్పందించడం లేదని టీజీ ఎస్పీడీసీఎల్ మేనేజ్మెంట్ 2017లో ఆన్ మ్యాండ్, కట్టర్ గా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్ గా గుర్తించారని ఎన్పీడీసీఎల్ లో మాత్రం ఆన్ మ్యాండ్ కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖలో ఉన్నటువంటి 9ట్రేడ్ సంఘాలలో ఉన్న ఆర్టిజన్, ఆన్ మ్యాండ్, స్పాట్ బిల్డర్ కార్మికులు ఒక తాటిపైకి వచ్చి టీవీ ఏఈ జెఏసిగా ఏర్పడి కార్మికుల సమస్యల మీద పోరాడాలన్నారు. యాజమాన్యం , ప్రభుత్వం స్పందించని ఎడల అదే రోజు మన సమస్యల పైన సమ్మె నోటీస్ కూడా ఇవ్వడం జరుగుతుందని కార్మికులందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు.

## చెత్త సేకరణపై నిర్లక్ష్యం వద్దు

- తడి, పొడి, హానికర వ్యర్థాలను వేరు చేయడం ముద్దు
- రాయపర్తి మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్



**రాయపర్తి, మార్చి 08 ప్రజా జ్యోతి** ప్రజలు తమ ఆరోగ్యం మరియు గ్రామాల పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని తడి, పొడి మరియు హానికర చెత్తపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాయపర్తి మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన రాయపర్తి మండలంలోని కాట్రపల్ల కొలన్ పల్లి మరియు కొత్తూరు గ్రామ పంచాయతీల్లో పర్యటించి, పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు, మహిళా సంఘాలకు మరియు సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్దనే చెత్తను వర్గీకరించడం అలవాటు చేసుకోవాలని సూచించారుముఖ్యమైన సూచనలు:తడి చెత్త: వంటగది వ్యర్థాలు, మిగిలిపోయిన ఆహారం, పండ్లు, కూరగాయల తొక్కలను ఆకుపచ్చ బుట్టలో వేయాలి.పొడి చెత్త: ప్లాస్టిక్ కవర్లు, సీసాలు, పేపర్లు, అట్టపెట్టెలను నీలం రంగు బుట్టలో వేయాలి.హానికర వ్యర్థాలు: వాడిన మాస్కులు, శానిటరీ నాప్కిన్లు, డయాపర్లు, బ్లేడ్లు, బ్యాటరీలను వేరుగా ఉంచి పంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలి.పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యవంతమైన సమాజం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సహకరించాలి. మురుగు కాలువల్లో చెత్త వేయకుండా, నేరుగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కే అందించాలి అని ఎంపీఓ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి సర్పంచ్ పద్మ, కోలన్ పల్లి సర్పంచ్ ఎల్లమ్మ. కొత్తూరు సర్పంచ్ స్వప్న మరియు ఉప సర్పంచులు మునిగాల శ్రీధర్, చిప్ప శ్రీనివాస్ మరియు గుండ్లపల్లి మధు, వార్డు సభ్యులు , గ్రామైక్య సంఘం ప్రతినిధులు మరియు గ్రామ స్థాయి ఉంద్యోగులు మరియు పంచాయితీ కార్యదర్శులు రాజేందర్, రాజేష్ , అస్మా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మవిశ్వాసంతో అనుకున్న లక్ష్యం కోసం ప్రయత్నించాలి

- ఆత్మవిశ్వాసమే మీ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుంది
- మహిళా మూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
- కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమట రఘు



**ఏటూర్ నాగారం మార్చి 08 ప్రజా జ్యోతి** మహిళలు ఆత్మవిశ్వాసంతో అనుకున్న లక్ష్యం కోసం ప్రయత్నించాలి.ఆత్మవిశ్వాసమే మీ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుందినాయకులు చిటమట రఘు అన్నారు.ఏటూరునాగారం మండల కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మహిళ నాయకురాలకు వివిధ హోదాలో ఉన్న మహిళ మూర్తులందరికీ చిటమట రఘు ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకష్టాలు, కన్నీళ్లను దిగమింగుకుని కుటుంబం కోసం అహర్నిషలు కష్టపడే మహిళామణులకు.కుటుంబమే తన ఆలోచనగా కుటుంబమే తన ఆవేదనగా కుటుంబమే తన ఆరాధానగా భావించే మహిళామణులకు.అమ్మగా ఇంటిని చక్క దిద్దగల భార్యగా ప్రేమనూ పంచగల చివరి శ్వాస వరకూ స్వచ్ఛమైన ప్రేమను అందిచగల మహిళామణులకు.మహిళలందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, వార్డ్ మెంబెర్ ముమ్మానేని రమేష్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత మహిళ కనబడుట లేదు

- ఆచూకీ తెలిపిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును



**ఏటూర్ నాగారం మార్చి 08 ప్రజా జ్యోతి** మండలంలోని పెద్ద వెంకటాపురం. చిన్న బోయినపల్లి కి చెందిన వివాహిత మహిళ గుడిపాటీ రఫ్య 28 సం రాలు భర్త రాజు కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారూ. గత కొన్ని రోజులుగా మహిళ కనిపించకుండా పోయింది. పై పోటో లోని మహిళ ఆచూకీ తెలిసినవారు ఈ క్రింద తెలిపిన పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వగలరు. సిఐ.8712670113. ఎస్ఐ 871260090. పోలీస్ స్టేషన్ ఆఫీస్ 8712670091 నెంబర్లకు తెలుపగలరు తెలిపిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు

**రాయపర్తి మార్చి 8 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బిఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి అమ్మమ్మ గుండాల లక్ష్మి ఆదివారం అనారోగ్యంతో మరణించగా, మాజీ రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు సంధి వంశీధర్ రెడ్డి, ఐత రామ్ చందర్, గాడిపెల్లి



రాములు, గబ్బేట యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవగిరిపట్నం గ్రామ శివారు ప్రాంతంలో జూదం

- ములుగు ఎస్సై ఉపేందర్ రావు ఆధ్వర్యంలో దాడులు
- 7గురు అరెస్ట్ – రూ.23,600 నగదు,5 మొబైల్ ఫోన్లు స్వాధీనం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామ శివారు ప్రాంతంలో పేకాట(జూదం)ఆడుతున్న వారిపై ములుగు ఎస్ హెచ్ ఓ ఉపేందర్ రావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 7గురిని అరెస్ట్ చేశారు.జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్ నాథ్ ఆదేశాలమేరకు ఈఆపరేషన్ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఎస్సై ఉపేందర్ రావు ఆధ్వర్యంలో జూదం ఆడుతున్న వ్యక్తులపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 7గురు జూదగాళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.23,600 నగదు,5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడిలో ఎస్సై ఉపేందర్ రావుతో పాటు ములుగు రెండవ ఎస్సై చంద్రశేఖర్, సివిల్,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖరి బొచ్చు సుజాతకు సన్మానం



**ములుగు మార్చి 08 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం సీనియర్ దస్తా వేజు లేఖరి బొచ్చు సుజాత సమ్మయ్యను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యామ్ బాబు మాదిగ,బొమ్మకంటి రమేష్ వర్మ,ఎంఎస్పీ జిల్లాకార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ, పాస్టర్ ప్రభుచిత్తం,మామిడి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచులు





**ఖానాపురం/మార్చి 8 (ప్రజా జ్యోతి)** ఖానాపురం మండలం లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తనపురం మేజర్ సర్పంచ్ దాసరి రమేష్, మంగళ వారి పేట సర్పంచ్ గొంది సుజాత నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉద్యోగ, ప్రజా ప్రతినిధులు మొదలగు మహిళా సోదరీమణులతో కేక్ కటింగ్ చేసి వేడుక జరిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ.. నేటి ఆధునిక సమాజంలో మహిళలు కేవలం గృహిణులుగా కాకుండా, అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. ప్రపంచంలోనే అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న మహిళలే అందుకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 96 రన్స్ భారీ మెజారిటీతో భారత్ ఘన విజయం

- 140 కోట్ల భారతీయుల ఆశలను నిజం చేస్తూ సూర్య సేన పొట్టిక ప్పను ముద్దాడింది
- టీ 20. 2026 వరల్డ్ కప్ విజేత టీం ఇండియా
- భారత్ గర్జించింది... సామ్సన్, కిషన్ మెరుపులు
- కెప్టెన్ సూర్యకుమార్ నాయకత్వంలో భారీ విజయం
- భూమ్రా కి 4 వికెట్లు అక్షర్ 3 వికెట్లు
- 255 పరుగుల భారీ స్కోర్ చేసిన భారత్
- 159 /10 కె కుప్పకూలిన న్యూజిలాండ్



**తరిగొప్పుల మర్చి 08 ప్రజాజ్యోతి :** టీ 20వరల్డ్ కప్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చాకచక్యంగా జట్టును ముందుండి నడిపిస్తూ ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత నాయకత్వాన్ని ప్రదర్శించాడు. అతని వ్యూహాలతో భారత్ జట్టు దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 255 పరుగులు – 5 వికెట్లు అనే భారీ స్కోర్ చేసింది. భారత్ బ్యాటింగ్‌లో ముఖ్యంగా సంజూ సామ్సన్ అద్భుతంగా ఆడి 46 బంతుల్లో 89 పరుగులు చేసి జట్టుకు బలమైన పునాది వేశాడు. ఇక ఇషాన్ కిషన్ కూడా దూకుడుగా ఆడి 54 పరుగులు చేసి జట్టు స్కోర్‌ను వేగంగా పెంచాడు. అలాగే అభిషేక్ శర్మ 52 పరుగులు చేసి మంచి ఆరంభాన్ని అందించాడు. చివర్లో శివం దూబే తక్కువ బంతుల్లో వేగంగా పరుగులు చేసి భారత్ స్కోర్‌ను మరింత పెంచాడు. ఇక ఫీల్డింగ్‌లో కూడా ఇషాన్ కిషన్ అద్భుతంగా రాణించాడు. సూపర్ క్యాచ్‌లు పట్టి జట్టు విజయంలో కీలక పాత్ర



పోషించాడు. అతని చాకచక్యమైన ఫీల్డింగ్‌తో న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్లపై ఒత్తిడి పెరిగింది. 255 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు భారత బౌలర్ల దాడికి తట్టుకోలేక 159 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో భూమ్రా ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి గెలుపుకు ప్రధాన కారణం అయ్యాడు న్యూజిలాండ్ జట్టును తీవ్ర ఒత్తిడిలోకి నెట్టాడు. దీంతో భారత్ జట్టు ఘన విజయాన్ని సాధించింది.

ఇప్పటివరకు భారత్ రెండు సార్లు ట్వంటీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. 2007లో మహేంద్ర సింగ్ ధోని నాయకత్వంలో మొదటిసారి టైటిల్ సాధించగా, 2024లో రోహిత్ శర్మ నాయకత్వంలో మరోసారి సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం లో 2026 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది.

## శాంతి భద్రతల పరిరక్షణలో మహిళ పోలీస్ ల పాత్ర ఎంతో కీలకం

- మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులకు ఘన సన్మానం
- ఎస్‌హెచ్‌ఓ తాజుద్దీన్



**గోవిందరావుపేట / ములుగు స్టాప్ రిపోర్టర్ ప్రజా జ్యోతి మార్చి 8** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆవరణలో ఆదివారం ఎస్‌హెచ్‌ఓ తాజుద్దీన్ ఆధ్వర్యంలో.మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు . మహిళ పోలీస్ ల సేవలను కొనియాడుతూ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ తాజుద్దీన్ మాట్లాడుతూ మహిళా పోలీస్ సిబ్బంది చట్టం మరియు శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమాజంలో మహిళల భద్రత కోసం వారు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. పోలీస్ శాఖలో మహిళల సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహిళా పోలీసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ తాజుద్దీన్. పి ఎస్ ఐ ఆంజనేయులు. ఎస్ ఐ నాగరాజు పోదా. ఎస్ ఐ వీరయ్య. హెడ్ కానిస్టేబుల్ నరోత్తం రెడ్డి. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

- 26వ వార్డ్ కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్



**నర్సంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మహిళా సోదరీమణులందరికీ వందనాలు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సంపేట మున్సిపాలిటీ 26 వార్డు మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మహిళలు సమాజానికి వెన్నెముక. కుటుంబాన్ని, సమాజాన్ని తన భుజస్కందాలపై మోస్తూ ముందుకు నడిపించే మహాశక్తి మహిళ. మీ హక్కులు, గౌరవం సంక్షేమం కోసం నేను ఎల్లప్పుడూ మీ వెంటే ఉండి పోరాడుతాను. గత ప్రభుత్వ హయాంలో మహిళల ఆరోగ్యం, భద్రత మరియు ఆర్థిక స్వావలంబన కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, మహిళలకు సమాజంలో సముచిత స్థానం కల్పించాం. ఎన్నికల సమయంలో మహిళలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, రెండు సంవత్సరాలు గడిచినా ఆ వాగ్దానాలను అమలు చేయకపోవడం విచారకరం. మహిళల ఓట్లతో గెలిచిన ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరూ ఐక్యంగా ఉండి, మన హక్కుల కోసం గళమెత్తాలని కోరుతున్నాను. మీ ఆశీస్సులు, సహకారం ఉన్నంత కాలం మహిళల సంక్షేమం కోసం నా కృషి కొనసాగుతూనే ఉంటుంది. మరొకసారి మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

# ములుగు మున్సిపాలిటీ అభివృద్ధే మా ధ్యేయం

- **మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ములుగు మున్సి పాలిటీ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ బైకని సునీత ఓదెలు(బుల్లెట్)లతో కలిసి మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి ఏడవవార్డులో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధి గురించి చర్చిస్తూ ముందుగా వీధి రోడ్లకు ఇరువైపుల అడ్డం వస్తున్న చెట్ల కొమ్మలను జేసిబితో తొలగించి మోరీలు సైడ్ కాల్వలను మున్సిపల్ కార్మికులతో శుభ్రం చేపించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనేఅభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో దోమలు, ఈగలు క్రిమి కీటకాలు వ్యాప్తి చెందకుండా దుర్వాసన రాకుండా ఉండేందుకు ముందుగా సైడ్ కాలువలు(మోరీలు) శుభ్రం చేపించామని,అలాగే వీధుల లోని ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా దారిని మూసేస్తున్న కొమ్మలను తొలగించామన్నారు.మున్సిపాలిటీ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే ఆయా వార్డు కౌన్సిలర్ల సాయంతో తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారం దిశగా మంత్రి సీతక్క సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు.పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యేందుకే ప్రజా పాలన కార్యక్రమం తీసుకొచ్చిందన్నారు. మున్సిపాలిటీలోని ప్రజలందరూ ఒక కుటుంబ సభ్యుల వలె కలిసి మెలిసి సమస్యలు పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, వైస్ చైర్మన్ ఆసియా రియాజ్ మీర్జా, కౌన్సిలర్లు పొడాల ఓం ప్రకాష్,బైకని అనూష సాగర్, రేసోజు పద్మ వేణుగోపాల్, గండ్రకోట వాణి కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది రజనీకర్ రెడ్డి,కావటిభాస్కర్, ఎలక్ట్రీషన్ శ్రీనివాస్, శానిటేషన్ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా కార్యదర్శి, ఎంపీవోలను సన్మానం



**తరిగొప్పుల మర్చి 08 ప్రజాజ్యోతి** తరిగొప్పుల మండల కేంద్రంలో మహిళా దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి మరియు ఎంపీవో లను వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ “మహిళలు వంటింటికే పరిమితం కాకుండా నేటి సమాజంలో అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారు. కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధిలో కూడా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. మహిళలకు గౌరవం, భద్రత మరియు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబం, గ్రామం, దేశం అభివృద్ధి చెందుతాయి. మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలి” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిడిగం మహేష్, నాగబండి శివశంకర్, నాగబండి హరీష్, బెజుగం ప్రసాద్, కౌడ లచ్చన్న, జిడిగం శ్రీనివాస్, బెజుగం రాజు పలువురు సభ్యులు పాల్గొన్నారు

## మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది

- **మహిళా దినోత్సవ వేడుకలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08 ( ప్రజాజ్యోతి ):** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు బడికే ఇందిరా అధ్యక్షతన జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాలో మహిళా నాయకత్వం బలోపేతం అవుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్టేట్ జనరల్ సెక్రెటరీ కావ్య శ్రీరెడ్డి, శ్రీలత రెడ్డి, స్టేట్ సెక్రటరీ కళ్యాణి, మున్సిపల్ కౌన్సిలర్లు అండాలు, సుమలత, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్ని బేగం, జిల్లా సెక్రెటరీ పద్మ, టౌన్ అధ్యక్షురాలు శ్రీలత, మండల అధ్యక్షులు మాలతి, భాగ్యలక్ష్మి, శోభ, మనమ్మ, వార్డు అధ్యక్షులు భాగ్య, నవనీత, నవ్య శ్రీ, కోమలత, లక్ష్మి, కళమ్మ, అరుణ, వీరమ్మ, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామప్ప వద్ద కారును ఢీకొన్న ద్విచక్ర వాహనం

- **. పాస్టర్ కు స్వల్ప గాయాలు**





**వెంకటాపూర్ /ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వర స్వామి దర్శనం ముగించు కొని తిరుగు ప్రయాణంలో రామప్ప తూర్పు ముఖ ద్వారం నుండి ప్రధాన రహదారి క్రాస్ చేస్తున్న క్రమంలో వెంకటాపూర్ నుండి చెల్పూరుకు వస్తున్న ద్విచక్ర వాహనదారుడు కారును ఢీకొట్టడంతో స్వల్ప గాయాలైనట్లు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు. ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.మహబూబాబాద్ నుంచి రామప్పకు వచ్చి దర్శనం ముగించుకొని తిరుగు ప్రయాణం అవుతుండగా వెంకటాపూర్ నుండి చెల్పూర్ కు వస్తున్న ద్విచక్ర వాహనదారుడు బల్గూరి సంపత్ రావు పాస్టర్ ఒక్కసారిగా ఢీకొనడంతో స్వల్ప గాయాలైనట్లు ఎస్సై తెలిపారు.గాయాలైన క్షతగాత్రుని ములుగు ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. బల్గూరి సరస్వతి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండల కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- **సర్పంచ్ ని సన్మానించిన అంగన్వాడీ, డ్వాక్రా సంఘాల మహిళలు**



**పలిమేల మార్చి 8 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు మరియు డ్వాక్రా సంఘాల ప్రతినిధులు సంయుక్తంగా కలిసి పలిమేల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ని ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని మహిళ ఆర్థికంగా బలోపేతం కావాలని, మహిళలు అన్ని రంగాలలో తమ శక్తిని, గుర్తింపును చాటాలని అన్నారు. మహిళలను సర్పంచ్ జవ్వాజి పుష్పలత, ఉప సర్పంచ్ కామేశ్వరి వార్డు సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**రాయపర్తి మార్చి 8 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పలు గ్రామపంచాయతీలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రాయపర్తి, కొత్తూరు, కొండూరు, కోలన్ పెల్లి, కొండాపురం, గట్టి కళ్ళు గ్రామాలలో గ్రామస్థాయిలో వివిధ రంగాలలో ఉన్న మహిళలను సత్క రించారు . పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. తడి పొడి చెత్త వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## భూపాలపల్లి జిల్లా ఉపసర్పంచ్ల సంఘము జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన మొగిలి శంకర్ కు సన్మానం చేసిన ఎమ్మెల్యే

**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 08** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపసర్పంచ్ ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా మొగిలి శంకర్ ని శాలువా తో సత్కరించిన భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారి వెంట సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి మాజీ సర్పంచ్ విజయ అశోకరెడ్డి మండల బిసి సెల్ అధ్యక్షులు మేడిపెల్లి రాజు గౌడ్ గ్రామకమిటి అధ్యక్షులు కాంతాల సమ్మిరెడ్డి వార్డ్ మెంబర్లు మామిడాల శరత్ బాబు జన్నె శరత్ బాబు కాంగ్రెస్ నాయకులు ఒద్దుల మల్లారెడ్డి కొత్త రాంరెడ్డి మామిడాల వినోద్ కుమార్ జన్నె నాని జన్నె నరేష్ తదితరులు పాల్గొన్నారు



# ముగిసిన పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్






- ముఖ్యఅతిథిగా హాజరైన కాటారం సబ్ కలెక్టర్ మాయాంగ్ సింగ్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 08 (ప్రజా జ్యోతి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమం భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ సంకీర్త్ టాస్ వేసి ప్రారంభించరు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ హాజరై క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన పోలీస్ సిబ్బందికి సబ్ కలెక్టర్, ఎస్పీ అడిషనల్ ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించడానికి దోహదపడతాయని తెలిపారు. విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే పోలీస్ సిబ్బందికి ఇటువంటి క్రీడా పోటీలు ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది నిత్యం విధి నిర్వహణలో భాగంగా అధిక ఒత్తిడిని ఎదుర్కొంటారని, ఆ ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా చెడు అలవాట్లకు దూరంగా ఉంచి మంచి మార్గంలో నడిపించడం పోలీస్ శాఖ బాధ్యతగా ఉందన్నారు.జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడల్లో ట్రాక్ ఈవెంట్స్‌తో పాటు వాలీబాల్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ తదితర క్రీడలు నిర్వహించగా పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్




**కొడకండ్ల, మార్చి 08 ( ప్రజాజ్యోతి )** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్ ప్రయాణం, ఉచిత కరెంట్ , రేషన్ కార్డులు, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరు మీదనే ఇస్తూ వారికి ప్రాధాన్యతను పెంచిందని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీ పక్షాన మహిళా ప్రతినిధులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ కు అంగన్వాడీ లు, ఆశ , ఏఎన్ఎం లు, సిఏ లు జిపి సిబ్బంది సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం.డి షన్న, వార్డ్ సభ్యులు అందె అరుణ్ కుమార్, అండాలు వెంకన్న, మార్గం వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట నియోజకవర్గం లోని పలు వివాహాది శుభకార్యాక్రమాలకు హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





**నర్సంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి )** నర్సంపేట మున్సిపాలిటీ 16 వ వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్ మేన కోడలు కొర్ర పునతి చందన్ – మహేష్ ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ – ఉషా రాణి ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట రూరల్ మండలం లక్నపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొడిశాల రాజేందర్ గౌడ్ రజిత గార్ల కుమారుడు వినయ్ గౌడ్ దీపిక గార్ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్, నియోజకవర్గ నాయకులు, మాజీ జడ్పీటీసీలు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు,ఎంపీటీసీలు,మండల పార్టీ నాయకులు ,వార్డు అధ్యక్షులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొయ్యూరు సర్పంచ్ రాజమ్మ కు సన్మానం

- భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో





**మల్హార్, మార్చి 08 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన మహిళ ప్రజాప్రతినిధులను సన్మానించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొయ్యూర్ గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మను జిల్లా అధ్యక్షులు భట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీదేవి ఘనంగా సన్మానించారు. అలాగే మహిళా దినోత్సవం సందర్భంగా కొయ్యురు గ్రామంలో సర్పంచ్ కొండ రాజమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించికేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తెప్పల రజిత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 08 (ప్రజా జ్యోతి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోట రాజబాబు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళలు విద్యలో, ఉద్యోగాలలో, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని సూచించారు. మహిళలు చదువుతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే కుటుంబం మాత్రమే కాకుండా సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో విశేష ప్రతిభను కనబరుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. విద్య ద్వారా మహిళలు మరింత శక్తివంతంగా మారి తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా గ్రంథాలయాలను మహిళలు ఎక్కువగా ఉపయోగించుకోవడం ఎంతో ఆనందకరమని, పుస్తకాలు చదివే అలవాటు మనిషి జీవితాన్ని మార్చే శక్తి కలిగి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చల్ల తిరుపతి పాల్గొని మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది మరియు మహిళా పాఠకురాళ్లు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**వెంకటాపురం,మార్చి 8 (ప్రజాజ్యోతి)** :సమాజ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమని,అతివలు అన్ని రంగాల్లో ముందు వరుసలో రాణించాలని జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత అన్నారు.ఆదివారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్ లూర్దురాజు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి కాఫేడ్ సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన సభా వేదిక వరకు భారీర్యాలీ నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథి ప్రేమలత మాట్లాడుతూ..బాల్య వివాహ ముక్త్ భారత్ నినాదంతో భారత ప్రభుత్వం 2030 నాటికి బాల్య వివాహాలు లేని భారతదేశ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు.దీనికి అనుగుణంగా మన మంతా బాల్య వివాహ రైహిత జిల్లాను రూపొందించడంలో భాగస్వాములం కావాలని పిలుపునిచ్చారు.బాల్యవివాహాలను నిర్మూలిస్తే మహిళల హక్కులను కాపాడినట్లేనని అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను నిరూపిస్తూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.అతివలు అన్ని రంగాల్లో ధైర్యం కృషితో ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళలకు విద్య, ఆరోగ్యం,ఆర్థిక స్వాలంబన కల్పించడమే సమాజ పురోగతికి ప్రధాన ఆధారం అని పేర్కొన్నారు.మహిళల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు మరింత శక్తివంతంగా ఎదగాలని ఆమె సూచించారు.అనంతరం సంస్థ డైరెక్టర్లు రాజు మాట్లాడుతూ..మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి మూల స్తంభం అని అన్నారు.మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళల విద్య,ఆరోగ్యం,ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి మా సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2026 పోక్సో గురించి ప్రొటెక్షన్ ఆఫీసర్ హరి కృష్ణ వివరించారు.కాఫెడ్ సంస్థ గత రెండు నెలలుగా వెంకటాపురం,వాజేడు మండలాల నుండి కుట్టు మిషన్ లో శిక్షణ పొందిన మహిళలకు అతిథుల చేతుల మీదుగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.స్వచ్ఛందంగా సేవలందిస్తున్న మహిళలను రాష్ట్రస్థాయిలో ఉత్తమ బి ఎల్ వో గా అవార్డు అందుకున్న కొర్స సమ్మక్కను సన్మానించారు.కేజీబీవీ పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి.మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొన్న అతిథులకు జ్ఞాపకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ ముత్తమ్మ,సూపర్వైజర్ పుష్పలత,శ్యామల,కేజీబీవీ టీచర్ల బృందం,సుధాకర్ లారెన్స్,కాఫెడ్ సంస్థ సిబ్బంది,వెంకటాపురం,వాజేడు రెండు మండలాలకు చెందిన మహిళలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తడి,పొడి చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమం

- గ్రామాన్ని పరిశుభ్రతగా ఉంచుకోవడం అందరి బాధ్యత
- సేకరించిన తడి చెత్త ద్వారా వర్మి కంపోస్టు ఎరువును తయారు చేసుకోవచ్చు



**చెన్నారావుపేట మార్చి 08 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని అక్కల్‌చెడ గ్రామంలో ప్రజా పాలన – ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తడి చెత్త,పొడి చెత్త సేకరణపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రజలకు చెత్త నిర్వహణపై కీలక సూచనలు చేశారు. ప్రతి ఇంట్లో తడి చెత్తను,పొడి చెత్తను విడివిడిగా డబ్బాల్లో సేకరించాలని సూచించారు.సేకరించిన తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేయవచ్చని, ఇది పర్యావరణానికి, వ్యవసాయానికి ఎంతో మేలు చేస్తుందని వివరించారు.గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, నాయకులు ముత్యం భద్రయ్య, గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిలుక రామక్క, వార్డు సభ్యులు ఒంటరి రాజు, తూటి రాణి, చిన్న శ్రీను, ఇస్లావత్ స్వరూప వీరు, మాలోత్ పద్మబీమా నాయక్, మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్, గ్రామస్తులు కవిత, సుప్రియ, మౌనిక, యాకుబి, పంచాయతీ సిబ్బంది కరెడ్ల రాజు, కొమ్మాలు, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట మార్చి 08 (ప్రజా జ్యోతి)**చెన్నారావుపేట మండలంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బూడిద చిన్న వెంకన్న కుమార్తె వివాహానికి, అలాగే కోనాపురం గ్రామంలో జరిగిన మండల శోభ–సుధాకర్‌ల కుమార్తె అనూష – నవీన్‌ల వివాహ మహోత్సవానికి ఎమ్మెల్యే విచ్చేశారు. పెళ్లి కుమారులను, పెళ్లి కుమార్తెలను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన దీవించారు.మండల అధ్యక్షుడుసిద్దన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,తప్పేట రమేష్,ఆవుల రాములు,సర్పంచ్ మైధం రాకేష్, ఉపసర్పంచ్ బండి హరీష్,కంది కృష్ణ చైత న్య, మండల నర్సింహులు, మాధారపు చరణ్, రాజశేఖర్, మంద సోములు, చీకటి చిన్న రాజు, బూడిది కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబడ్డీలో మొదటి స్థానం సాధించిన అడవి ముత్తారం పోలీసులు



**మహాముత్తారం,మార్చి 8. ప్రజాజ్యోతి** నాల్గవ వార్షిక పోలీస్ స్పోర్ట్ మిట్ లో అడవి(మహా) ముత్తారం పోలీసులు కబడ్డిలో మొదటి స్థానం సాధించారు. ఇందులో జిల్లా నుండి 13 జట్లు పాల్గొన్నాయి.మొదటి స్థానం సాధించిన జట్టుకు ఎస్పీ సంకీర్త్ స్థానిక ఎస్ఐ మహేందర్ కు బహుమతి అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్ కాటారం డిఎస్పీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## అశ్వంత్ రెడ్డి ప్రథమ వర్ధంతి

- నివాళులర్పించిన జల్లి గ్రామ సర్పంచ్ ఎన్‌హెచ్‌ఆర్‌సి నాయకులు



**చెన్నారావుపేట మార్చి 8 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో పింగిలి అశ్వంత్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం జరిగింది.గ్రామానికి చెందిన పింగిలి రజనీకాంత్ రెడ్డి – నవత దంపతుల కుమారుడు అశ్వంత్ రెడ్డి ప్రథమ సంవత్సరిక కార్యక్రమంలో జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా అశ్వంత్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శి నూనె తిలక్,కొంకాల బాబు, నూనె భాస్కర్, నూనె కుమారస్వామి, అంబాల ప్రవీణ్, బెల్లి రాజు యాదవ్, గంధం భాస్కర్ గౌడ్, తుమ్మేటి మధు, మెండే స్వామి, కృష్ణ, రొట్టె జంట, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో చిట్యాల ఎస్ఐ హేమలత ప్రత్యేక పూజలు





**గణపురం ప్రజాజ్యోతి మార్చి 08** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఆదివారం చిట్యాల పోలీస్ స్టేషన్ రెండవ ఎస్ఐ హేమలత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## శ్రీ విశ్వజ్యోతి స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ఉపాధ్యాయులలో వెల్లివిరిసిన సేవా భావం
- వితంతువులకు,వృద్ధ మహిళలకు చీరల పంపిణీ
- హాస్పటల్లో రోగులకు పండ్ల అందజేత

**వెంకటాపురం,మార్చి 8 (ప్రజాజ్యోతి)** :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థ శ్రీ విశ్వజ్యోతి స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బెస్తగూడెం,బీసీ మర్రిగూడెం,నెలారుపేట,వెంకటాపురం,చొక్కాల,వి ఆర్ కే పురం గ్రామాలలోని 50 మంది మహిళ వృద్ధులు,వితంతువులకు చీరలు,ప్రభుత్వ హాస్పటల్లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీ విశ్వజ్యోతి స్కూలు ప్రిన్సిపాల్ ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ,తమ పాఠశాలలోని ఉపాధ్యాయులు దయా హృదయం కలిగి సమాజంలో సాటి మహిళలకు సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు.వారికి గౌరవం,సమాన హక్కులు,ప్రోత్సాహం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు.మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ప్రధాన శక్తిగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమాలపై స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా, సమాజానికి మేలు చేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ విశ్వ జ్యోతి స్కూల్ యాజమాన్యానికి,వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.స్కూల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.విద్యాభివృద్ధి,సామాజిక బాధ్యతను ముందుంచుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ విశ్వజ్యోతి స్కూల్ నిజంగా ఆదర్శ విద్యాసంస్థగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది థామస్,రాధిక,దుర్గాపూర్ణిమ,మాధురి,సంయుక్త,కళ్యాణి,మనోజ్ఞ,లలిత,శరణ్య,శ్రావణి,మధుప్రియ,స్రవంతిఉపాధ్యాయేతర సిబ్బంది వినోద్,సాయి, ముత్యావతి,రవి పేరెంట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ అంతరాయము



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 08** గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో సోమవారం రోజున ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00గంటల వరకు 11 కేవీ గాంధీనగర్ ఫీడర్ లో చెట్లు కొట్టడం జరుగుతోంది కావున గాంధీనగర్ ఫీడర్ పరిధి లోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు.

## రాజ్యాంగ హక్కుల పరిరక్షణతోనే మహిళా సాధికారత సాధ్యం

- **అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల.రాగసుధ**




**నర్సంపేట మార్చి 8 (ప్రజా జ్యోతి)** నర్సంపేట అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం "రాజ్యాంగ హక్కులు – మహిళా సాధికారత" అనే అంశంపై ఏఐఎఫ్డి డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మాలోతు ప్రత్యూష అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో సదస్సు నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సుకి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల. రాగసుధ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సమాన హక్కులు, గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం జరిగిన పోరాటాలను గుర్తు చేసే ముఖ్యమైన రోజు అని,భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులను హామీ ఇచ్చిందని,అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఆ హక్కులు పూర్తిగా అమలు కావడం లేదన్నది ఆందోళనకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 మహిళలకు సమానత్వ హక్కును, ఆర్టికల్ 15 లింగ వివక్షను నిషేధిస్తూ సమాన అవకాశాలను కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలపై ఉంచిందని,అలాగే ఆర్టికల్ 16 ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని పేర్కొంటుందని,ఆర్టికల్ 39, 42 వంటి విధానదర్శక సూత్రాలు మహిళలకు సమాన వేతనం, ప్రసూతి సంరక్షణ,గౌరవప్రదమైన పని పరిస్థితులను కల్పించాల్సిన బాధ్యతను రాష్ట్రాలపై ఉంచాయని అన్నారు.దేశంలో మహిళలపై హింస, అత్యాచారాలు, హత్యలు, వేధింపులు పెరుగుతున్నాయని ఉద్యోగాలు, విద్య, ఆరోగ్యం, భద్రత వంటి రంగాల్లో మహిళలు ఇంకా వెనుకబడి ఉన్నారన్నారు. గ్రామీణ మహిళలు, కార్మిక మహిళలు, రైతు మహిళలు, గిరిజన మహిళలు మరింత తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.అదేవిధంగా జిల్లా కార్యదర్శి కనకం సంధ్య మాట్లాడుతూ, మహిళా సాధికారత అంటే కేవలం సంక్షేమ పథకాల ప్రకటనలు కాదుని,మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను పూర్తిగా అమలు చేయడం, భద్రతను కల్పించడం, సమాన వేతనం ఇవ్వడం, రాజకీయాల్లో సమాన ప్రతినిధిత్వం కల్పించడం, విద్యాఆర్థిక అవకాశాలను పెంచడం నిజమైన సాధికారత అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా సమాజం మొత్తం పోరాటం చేయాలని,మహిళల రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు, సమానత్వ సమాజ నిర్మాణం కోసం మహిళలు, యువత, ప్రజాసంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.మహిళా స్వేచ్ఛ,సమానత్వం, గౌరవం కోసం జరిగే పోరాటాలకు మేము పూర్తి మద్దతు తెలుపుతున్నాము అని,రాజ్యాంగ హక్కులు అమలైనప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందనిమహిళల హక్కులు – ప్రజాస్వామ్య రక్షణ!సమానత్వ సమాజం కోసం మహిళల ఐక్యత అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కనకం. సంధ్య,జిల్లా సహాయ కార్యదర్శి మార్త.సుధ, జిల్లా కమిటీ సభ్యులు జెట్టి రేణుక, పెండ్యాల లలిత, ఈక.యమున, ఎం లలిత, కే పుల్లమ్మ, ఎండి కైసర్, ఎస్కే ఆశ, చీర దుడ్డు కోమల, చీర శాంత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- **హాజరైన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్**





**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి , మార్చి 8.** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం ముందు వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గంధ సత్యనారాయణ రావు, మున్సిపల్ చైర్పర్సన్ బుర్ర కొమరయ్య హాజరై, కేక్ కట్ చేసి, మహిళ కౌన్సిలర్లను, మెప్మా అధికారులను సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి లభించే పథకాలను సద్విని చేసుకోవాలని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వేములవాడ రాజేశ్వరి, మున్సిపల్ టి ఓ మానస మరియు మహిళా కౌన్సిలర్లు మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

**జిఎంఆర్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని జిఎంఆర్ వెంచర్ నందు నివసించే మహిళలందరూ కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మనమందరం ఐకమత్యంగా ఉండాలని కోరారు. అలాగే మన యొక్క సమస్యలు పరిష్కరించుకునే విధంగా మనమందరం ఒకరికొకరు తాయా సహకారాలు అందించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీలోని మహిళలందరూ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

- **వేదమంత్రాల సాక్షిగా ఒకటైన జంటలను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది**





**చెన్నారావుపేట మార్చి 08 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.శంకరం తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాటోతు బాలు నాయక్ కుమార్తె మౌనిక – కరణ్ నాయక్ ల వివాహ మహోత్సవానికి హాజరయ్యారు.అదేవిధంగా, పాపయ్యపేట గ్రామానికి చెందిన పార్టీ నాయకులు అమ్మ సంధ్య – శ్రీనుల కుమారుడు మధు – శృతి ల వివాహ వేడుకకు కూడా ఆయన హాజరై వేదమంత్రాల సాక్షిగా ఒకటవుతున్న రెండు జంటలను ఆశీర్వదించి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, సర్పంచ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు వార్డు అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ కు ఘన సన్మానం.




**శాయంపేట మార్చి 8 ప్రజా జ్యోతి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లో ఉన్న రవీంద్ర భారతిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న శాయంపేట గ్రామానికి చెందిన ఆనంద అర్పిణి కి కార్యక్రమం నిర్వాహకులు మహిళలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించడం తో పాటు ఒక మెమెంటో ఒక సర్టిఫికెట్ బహుకరించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఈ గౌరవం మా అర డజను మందికి మాత్రమే పరిమితం కాదని మహిళలు అయి ఉండి ఎన్నో కష్టనష్టాలను భరిస్తూ పవిత్రమైన నర్సింగ్ వృత్తి ని స్వీకరించి సమాజం బాగు కోసం పనిచేస్తున్న ప్రతి యొక్క నర్సింగ్ సిబ్బందికి అంకితం అని తెలిపారు.ఈ సందర్భంగా మహిళల కోసం ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కార్యక్రమం నిర్వాహకులు జన్ను రాజు సహకారం అందించిన ప్రతి యొక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు

## నిఖిల్ చేతన కేంద్రం సద్గురు అనిల్ జోషి గురూజీ దంపతుల అమ్మవారిని దర్శించారు





**హనుమకొండ, మార్చి 08 (ప్రజా జ్యోతి)** వరంగల్ జిల్లా శ్రీ భద్రకాళి అమ్మవారిని రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నిఖిల్ చేతన కేంద్రం నుండి సద్గురు అనిల్ జోషి గురూజీ దంపతులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అనిల్ జోషి గురూజీకి దేవాలయ ధర్మకర్తలు తౌనుపునూరి వీరన్న, మోత్కూరి మయూరి రామేశ్వరరావు, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం దేవాలయ మహామండపంలో భక్తులను ఉద్దేశించి సద్గురు అనిల్ జోషి గురూజీ అనుగ్రహ భాషణం చేశారు.ఆదివారం కావడంతో దేవాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు అనిల్ జోషి గురూజీ ఆశీస్సులు పొందారు.రామల సునీత కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# ఎన్ఐటీలో మహిళా దినోత్సవ వేడుకలు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 08, (ప్రజా జ్యోతి):** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ మహిళా సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్చి 8, 2026న బోస్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడాయి. అకాడెమియా మరియు సమాజంలో మహిళల సాధనలను, సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం మహిళా సెల్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ప్రియాంక చావ్లా స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మహిళల సాధికారతకు అనుకూలమైన మరియు సహకార వాతావరణాన్ని విద్యా, వృత్తి రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బజ్‌పాయి, అలాగే ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి హాజరయ్యారు. కలెక్టర్ చాహత్ బజ్‌పాయి మాట్లాడుతూ మహిళా సాధికారత, నాయకత్వం మరియు సమాన అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. సమానత్వం మరియు అభివృద్ధికి దారి తీసే సమాజ నిర్మాణానికి సమిష్టి దృష్టి అవసరమని ఆమె పేర్కొన్నారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి మాట్లాడుతూ విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణలలో మహిళల కీలక పాత్రను ప్రస్తావించారు. మహిళలకు సహచరులు మరియు విద్యార్థులు అత్యున్నత గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని, సమానత్వం మరియు అభివృద్ధి లక్ష్యాలతో కూడిన సమగ్ర విద్యా వాతావరణాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. కార్యక్రమం సందర్భంగా డైరెక్టర్ ముఖ్య అతిథిని సన్మానించారు. అలాగే సంస్థలో 25 సంవత్సరాల సేవ పూర్తి చేసిన మహిళా అధ్యాపకులను వారి విశిష్ట సేవలకు గుర్తింపుగా సన్మానించారు.ఈ వేడుకలో విద్యార్థులు నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యకలాపాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదనంగా మహిళా అధ్యాపకులందరికీ వారి సేవలకు కృతజ్ఞతగా గుర్తింపుగా స్మారక చిహ్నాలు అందజేశారు.చివరగా ఐసీసీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ పాత్రి వెంకట శ్రీలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. తరువాత అతిథులకు హై టీ ఏర్పాటు చేశారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- కేక్ కట్ చేసిన వరంగల్ డీసీసీ అధ్యక్షులు మహమ్మద్ ఆయుబ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 08, (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఆయూబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ మహిళలతో కలిసి కేక్ కట్ చేసి, మహిళలకు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను ప్రమీల, జన్ను జయ, జన్ను ప్రభ, గోడిశెల వినోద, ఇమ్మడి సరోజ, మాధాసి పద్మ, తదితర మహిళ నాయకులు పాల్గొన్నారు.

## నూతన చైర్మన్ సునీల్ కు సన్మానం



**పరకాల, మార్చి 08, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణ పురపాలక సంఘం నూతన చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ ను పరకాల సిటిజన్ ఫోరం, శ్రీ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ నాగబండి విద్యాసాగర్ ఆధ్వర్యంలో బోకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, ఆర్య సంఘ కన్యకా పరమేశ్వరి ఆలయ సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పరకాల పురపాలక సంఘ కౌన్సిలర్లు కొయ్యడ శ్రీనివాస్, బండి శ్రీధర్ పాల్గొన్నారు.

## వాహనాల వేలం పాట

**శాయంపేట మార్చి 8 ప్రజా జ్యోతి :** పరకాల ఎక్సైజ్ కార్యాలయంలో వివిధ నేరాలపై పట్టుబడిన వాహనాలను వేలంపాట వేస్తున్నట్టు ఎక్సైజ్ సీఐ తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. నేరాలపై పట్టుబడిన వాహనాలను వరంగల్ రూరల్ జిల్లా ప్రొఫెషనరీ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు ఈనెల 10న వాహనాలను వేలంపాట వేస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి గలవారు పరకాల నందు వాహనం యొక్క ఆఫ్ సెట్ ప్రైస్ పై 50 శాతం డిపాజిట్ గా చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## మృతుల కుటుంబలకు పరామర్శ





**శాయంపేట మార్చి 8 ప్రజాజ్యోతి:** మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన బుర్రి సాంబయ్య, మహమ్మద్ యాకూమియా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ తుడుం రాజు మరియు వార్డ్ మెంబర్లు వారి ఇంటి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం అందజేసి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు నాలిక వీర ప్రతాప్, పోతుగంటి ప్రమీల సారయ్య, గజ్జి రాజు, అంకేశ్వరం సాయిలక్ష్మీ,కోడిమాల మహేందర్,గజ్జి రమేష్, గడ్డమీది హారతి కర్ణాకర్,ఐరబోయిన స్వప్న రాజు, కందగట్ల ప్రవీణ్ కుమార్,తుడుం స్రవంతి రాజు పోతుగంటి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ భూములు వేరే వారి పేరిట రిజిస్ట్రేషన్లు?

- నష్టపరిహారం తీసుకున్న భూములు మళ్లీ ఇతరుల పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్లు
- మధ్యవర్తులు, ధర్మసాగర్ తహసీల్దార్ పాత్రలపై అనుమానాలు



**ధర్మసాగర్, మార్చి 08( ప్రజాజ్యోతి )** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో దేవాదుల ప్రాజెక్టు కింద సేకరించిన భూముల విషయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం గతంలో భూములు సేకరించి భూ యజమానులకు నష్టపరిహారం చెల్లించినప్పటికీ, అదే భూములను మళ్లీ వేరే వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్టు సమాచారం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం నష్టపరిహారం తీసుకున్న కొందరు వ్యక్తులు మధ్యవర్తుల సహాయంతో భూములను తమ పేరిట, తమ వారసుల పేరిట, ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ ప్రక్రియలో ధర్మసాగర్ తహసీల్దార్ సహకరిస్తున్నట్లు కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మధ్యవర్తులు తహసీల్దార్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా తెలిసే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములు మళ్లీ వ్యక్తిగత పేర్లకు మారడం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. అట్టి భూములను ఇరిగేషన్ శాఖ అధికారులు ఇరిగేషన్ శాఖ పేరున మార్చకపోవడంతోనే ఇలా జరుగుతుందని తెలుస్తోంది. మరోవైపు, ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల ద్వారా కొందరు వ్యక్తులు రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను కూడా పొందుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతోంది. ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్ల కారణంగా మోఖాపై మిగులు భూమి లేకపోవడంతో అక్రమ పట్టాదారులు ప్రక్కన ఉన్న రైతుల పొలాల్లోకి చొరబడుతున్నారని, దీనివల్ల గ్రామాల్లో భూ వివాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు బయటపెట్టాలని దేవాదుల ప్రాజెక్టు భూములపై జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్లను వెంటనే నిలిపివేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యం పట్టివేత

- ఇద్దరు అరెస్ట్ – 65.70 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

**హసన్‌పర్తి,మార్చి–8(ప్రజాజ్యోతి ):** హసన్‌పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్లులో ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన ఇద్దరు వ్యక్తులను హసన్‌పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ చేరాలు తెలిపిన వివరాల ప్రకారం పై అధికారుల ఆదేశాల మేరకు శనివారం రాత్రి 10.30 గంటల సమయంలో గస్తీ నిర్వహిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ రవి, పోలీసు సిబ్బంది బావుసింగ్, దేవేందర్, కరుణాకర్, నాగరాజు విశ్వసనీయ సమాచారం ఆధారంగా తెల్లవారుజామున ఒక గంట సమయంలో మిల్లుపై దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల గ్రామానికి చెందిన అనుగం రమేష్, ఎర్రగట్టుగుట్టకు చెందిన నూక రాజేంద్రప్రసాద్ లను పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 65.70 క్వింటాళ్ల బియ్యం (146 బస్తాలు) స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ సుమారు రెండు లక్షల ముప్పై వేల రూపాయలు ఉంటుందని వెల్లడించారు. నిందితులు కిలోకు పది రూపాయలకు కొనుగోలు చేసి ముప్పై ఐదు రూపాయలకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారని తెలిపారు. ప్రజా పంపిణీ బియ్యాన్ని సరఫరా చేసిన వారిగా చిత్తారి ఎర్రగట్టు, సిరిగిరి తిరుపతి, సిరిగిరి నాగరాజు పేర్లు వెల్లడించారని పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై పంచనామా నిర్వహించి బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులకు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ చేరాలు తెలిపారు.

## మహిళ కానిస్టేబుల్ కు సన్మానం



**శాయంపేట మార్చి 8 ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శాయంపేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ స్రవంతి ని ఎస్సై పరమేశ్వర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళ లేనిదే సృష్టి లేదన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ మహిళా శక్తిని చాటుతున్నారన్నారు.ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ రాజు, చందు మురళి పాల్గొన్నారు.